క్లుప్తంగా

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

వెలుగోడు: వేల్పనూరు గ్రామ సచివాలయంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ కార్యదర్శి సుంకన్న, వీఆర్వో వెంకటరమణ సూచించారు. వెలుగోడుతో పాటు వేల్పనూరు గ్రామం లో కూడా ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి ఇప్పటివరకు 800 మందికి సేవలందించినట్లు చెప్పారు. రేగడ గూడూరు, గుంతకందాల, అబ్దుల్లాపురం గ్రామ ప్రజలు కూడా ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ చక్రధర్ అందుబాటులో ఉంటున్నారని తెలిపారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

పగిడ్యాల: మండల పరిధిలోని నెహ్రూనగర్ సచివాలయం- 1 పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ బుధవారం తెలిపారు. కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

ఆత్మకూరు: మండలంలోని కృష్ణాపురం గ్రామంలో ఈ నెల 3న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు అంజాద్‌అలీ, రాజగోపాల్ బుధవారం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. కార్యక్రమానికి ముందు నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ భూములను పేదలకివ్వాలి

పాములపాడు: అక్రమార్కుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా నాయకులు రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని బానకచర్ల గ్రామంలో 20సంవత్సరాల నుంచి పేదల ఆధీనంలో ఉన్న ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ప్రసాద్, నాయకులు ఏసేపు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

వెలుగోడు: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 3వ తేదీ ద్విచక్రవాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ జగన్‌మోహన్ బుధవారం తెలిపారు. పట్టణంలోని వేల్పనూరు రస్తాలోని రంగమహల్ థియేటర్ వద్ద ఇటీవల అనుమానాస్పదంగా దొరికిన 13 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటికి సంబంధించిన వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెలుగోడు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆత్మకూరు సీఐ, వెలుగోడు తహసీల్దార్ సమక్షంలో వేల నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తిగల వారు ఈ నెల 3వ తేదీ ఉదయం 9 గంటలకు రూ.1,000 టోకెన్ ఫీజు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు.

ప్రతి వీధిలో వెలుగుండాలి

పాములపాడు: గ్రామ పంచాయతీలో ఏ వీధిలో కూడా అంధకారం ఉండకూడదని ప్రతి వీధిలో వెలుగుండాలని సర్పంచు వరప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని తుమ్మలూరు గ్రామం, మజరా కృష్ణారావుపేట గ్రామాల్లో వీధి బల్బులు వేయించారు. సర్పంచు మాట్లాడుతూ కృష్ణారావుపేట లో కేజీ రోడ్డు నుంచి కాలినడకన తుమ్మలూరు గ్రామంలోకి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని ఏర్పాటు చేశామన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థి రాజ్ కుమార్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీఈటీ

పాములపాడు: మండలంలోని వేంపెంట జెడ్పీ హెచ్‌ఎస్ విద్యార్థి రాజ్‌కుమార్ త్రో బాల్ అండర్ 14 జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2022 డిసెంబరు 28, 29, 30 తేదీల్లో నంద్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ గురురాజ ఇంగ్లిష్‌మీడియం హైస్కూల్‌లో అండర్ -14 రాష్ట్ర స్థాయి స్కూలు గేమ్స్ జరిగాయన్నారు. త్రో బాల్‌పోటీల్లో 8వ తరగతి విద్యార్థి రాజ్‌కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. విద్యార్థిని, శిక్షణ ఇచ్చిన పీఈటీ నాగరాజులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఆ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

జూపాడుబంగ్లా: డిప్యూటీ డీఈఓ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలో సౌకర్యాల్లేకపోయినా పట్టించుకోరా అని పీడీఎస్‌యూ నాయకుడు ఆది, మద్రిస్వామి ప్రశ్నించారు. నందికొట్కూరు పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీవాణి హైస్కూల్లో విద్యార్థులకు ఎలాంటి మౌలిక వసతులు లేవన్నారు. సరైన విద్యాబోధన కూడా లేదని, పాఠశాలపై ఎంఈఓ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నందికొట్కూరు ఎంఈఓ ఫైజున్నిసాకు వారు వినతి పత్రం అందజేశారు.

అవ్వాతాతల మోములో ఆనందం

- తెల్లవారకముందే పింఛన్ల పంపిణీ
- జిల్లాలో రెండో స్థానంలో జూపాడుబంగ్లా మండలం
- ఆ తరువాతి స్థానాల్లో మిడుతూరు, నందికొట్కూరు



వినుకొండ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు ఇస్తున్న వలంటీర్లు ఈశ్వరయ్య, మధు

జూపాడుబంగ్లా: ఒకటో తేదీ తెల్లవారకముందే అవ్వాతాతల చేతిలో వలంటీర్లు పింఛన్ నగదు పెట్టడంతో వారి మోములో ఆనందం వెల్లివిరిసింది. నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడుబంగ్లా, నందికొట్కూరు, పాములపాడు, మిడుతూరు, కొత్తపల్లి, పగిడ్యాల మండలాల్లో ఫిబ్రవరి మాసానికి గాను 35,433 పింఛన్లు మంజూరయ్యాయి. వాటిలో బుధవారం సాయంత్రం 6 గంటల్లోగా 27,183 మందికి నగదును వలంటీర్లు పంపిణీ చేసినట్లు నందికొట్కూరు, జూపాడుబంగ్లా ఎంపీడీఓలు శోభారాణి, మంజులవాణి తెలిపారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో జూపాడుబంగ్లా 90.31 శాతం పూర్తి చేసి రెండో స్థానంలో ఉండగా, మిడుతూరు 86.16, నందికొట్కూరు 88.44, నందికొట్కూరు అర్బన్ 85.05 శాతం పంపిణీ చేసి మూడు, నాలుగు, ఐదుస్థానాల్లో నిలిచాయి. మిగిలిన పింఛన్లను రెండురోజుల్లోగా పంపిణీ చేసి వంద శాతం పూర్తిచేయనున్నట్లు ఎంపీడీఓలు తెలిపారు.

నంద్యాలకు వెళ్లి పింఛన్ అందజేత

వెలుగోడు: మండలంలోని గుంతకందాల గ్రామానికి చెందిన ముగ్గు సామన్న అనే వ్యక్తి అనారోగ్యంతో నంద్యాలలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అతని పరిస్థితి తెలుసుకున్న వలంటీర్ బి.స్వామినాయక్ నంద్యాలకు ఆసుపత్రిలో ఉన్న సామన్నకు పింఛన్ డబ్బులు రూ.2,750 అందజేశారు. తన కోసం అంత దూరం నుంచి వచ్చి పింఛన్ ఇవ్వడం పట్ల స్వామన్న వలంటీర్‌కు, ముఖ్యమంత్రి వైఎస్ జగకు కతజ్ఞతలు తెలిపారు.



తాటిపాడులో వృద్ధులకు పింఛన్ మొత్తాన్ని అందజేస్తున్న వలంటీరు స్వాములు

వినుకొండ వెళ్లి వలస కూలీలకు పింఛన్ల పంపిణీ

మహానంది: ఎక్కడున్నా సరే ఒకటోతేదీ పింఛన్ వస్తుందంతే అంటున్నారు వలంటీర్లు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామంటూ నిరూపిస్తున్నారు. తాజాగా మహానంది మండలం గాజులపల్లె మజరా గ్రామమైన బసవాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు నక్కల లక్ష్మీదేవి, నల్లబోతుల లింగమ్మ, కె.రంగమ్మ, నక్కా బాలసుబ్బమ్మలు కూలీ పనుల కోసం వలస వెళ్లారు. ఒకటవతేదీ కావడంతో వారికి పింఛన్లు ఇచ్చేందుకు వలంటీర్లు సాలు ఈశ్వరయ్య, మధులు వెళ్లగా వారు వినుకొండ సమీపంలోని గుట్లపల్లెలో ఉన్న విషయం తెలుసుకుని ఫోన్‌చేసి నేరుగా పొలాల వద్దకే వెళ్లి పింఛన్లు అందించి వచ్చారు. దీంతో లబ్దిదారులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి

బండిఆత్మకూరు: ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళిక ప్రకారం బోధన చేసి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని డీఈఓ అనురాధ సూచించారు. బుధవారం సంతజూటూరు, కడమలకాల్వ పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తర్వాత మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, ప్రభుత్వ మెనూ ప్రకారం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు.

క్షయవ్యాధిపై అవగాహన

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలంప్రాజెక్ట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆత్మకూరు టీబీ యునిట్ సూపర్‌వైజర్ రవికుమార్ క్షయవ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 15 రోజులకు మించి దగ్గు, జ్వరము, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ధూమపానం, గుట్కా, పొగాకు అలవాట్లు ఉన్న వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం పీఎం ప్రేమ్‌సాగర్, ఎంఎల్‌హెచ్‌పీ మల్లిక, హెల్త్ అసిస్టెంట్ ఇందిర ప్రభావతి, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



ఉపాధి సిబ్బందికి కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశిస్తున్న ఏపీడీ అన్వరాబేగం

పగిడ్యాల: కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పించి కూలీల సంఖ్యను పెంచాలని ఏపీడీ అన్వరాబేగం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో పనుల పురోగతిపై సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మండల వ్యాప్తంగా రోజుకు 500 మంది కూలీలు పనులకు వస్తున్నారని, ఈ సంఖ్యను మూడంతలు పెంచాలని ఆదేశించారు. ఒక్కొక్కరికి రోజుకు రూ. 257లు వేతనం వచ్చేలా కొలతలు ఇవ్వాలని, వేతనం తగ్గితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పండ్ల తోటల పెంపకంపై రైతుల్లో అవగాహన కల్పించి టార్గెట్‌లను పూర్తి చేయాలన్నారు. అనంతరం పగిడ్యాలలో చేస్తున్న పంట కాలువ పూడిక తీత పనులను పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీఓ మద్దిలేటి, ఈసీ అశోక్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

నిస్వార్థంగా విధులు నిర్వర్తించాలి



డాక్టర్ సుబ్రహ్మణ్యంను ప్రశ్నిస్తున్న ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి

జూపాడుబంగ్లా: అధికారులు నిస్వార్థంగా, నిక్కచ్చిగా, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం నందికొట్కూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో బ్రాహ్మణకొట్కూరు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతుండగా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరై ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యచికిత్సలు అందించాలని ఎంపీపీ సూచించారు. హాస్పిటల్‌లో జరిగే డెవలప్‌మెంటు విషయాలేవీ తనకు తెలియవని డాక్టర్ చెప్పటంతో అసహనం వ్యక్తం చేశారు. హాస్పటల్లో నిత్యం రోగుల ఓపీ తగ్గిందంటే దానిక్కారణం వైద్యులు కాదా అని ప్రశ్నించారు. 24గంటల ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూ సరైన వైద్యసేవలు అందించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులొస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. వెటర్నరీ డాక్టర్ నిర్మల మాట్లాడుతుండగా ఎంపీపీ కల్పించుకొని సంచార పశువైద్యశాల ప్రారంభానికి మండల ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోతే ఎలాగని ప్రశ్నించారు. ఇకపై ప్రోటోకాల్ పాటించకపోవటం, ప్రజాప్రతినిధులంటే అధికారులు చిన్నచూపుచూడటం విరమించుకోవాలని సూచించారు. త్వరలో రూ.30లక్షలతో పట్టణంలో త్వరలో మహిళామార్టు ప్రారంభించనున్నట్లు వైకేపీ సీసీ రమణ తెలిపారు. ఎంఈఓ ఫైజున్నిసా, ట్రాన్స్‌కో ఏఈ రామ్‌నాయక్, జెడ్పీటీసీ కలమున్నిసా, ఎంపీడీఓ శోభారాణి, డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిపొందుతూనే విమర్శించడం తగదు

- అర్హత ఉన్న ప్రతి టీడీపీ నాయకుడికి సంక్షేమ పథకాలిస్తున్న ఘనత జగనన్నదే
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- అల్లూరులో రెండో రోజు కొనసాగిన 'గడప గడపకు మన ప్రభుత్వం'



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిపొందుతూనే టీడీపీ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించటాన్ని చూస్తే దొంగే దొంగా దొంగా అన్నట్లుగా ఉందని నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామంలో రెండోవరోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బుక్‌లెట్ అందజేసి వారికి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మూడున్నరేళ్ల కాలంలో రూ.లక్షల మొత్తంలో అర్హులైన ప్రతి టీడీపీ నాయకుని కుటుంబానికి లబ్ధిచేకూరిందన్నారు. పథకాల నుంచి లబ్ధిని పొందుతూనే ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయటం సమంజసం కాదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేయటమే టీడీపీ నాయకులు ధ్యేయంగా పెట్టుకున్నట్లు అవగతమవుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా పైసా ఖర్చులేకుండా, ఎలాంటి సిఫారసు పథకాలు అందిస్తున్నారన్నారు. టీడీపీ పాలనలో పచ్చచొక్కాలు వేసుకొన్న వారికి జన్మభూమి కమిటీల అనుమతి ఉన్నవారికి, ముడుపులు ముట్టజెప్పినవారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందేవని గుర్తి చేశారు.

సమస్యల పరిష్కారానికి ఆదేశం

గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, ఇళ్లస్థలాలతో పాటు ఇళ్లు మంజూరు చేయించాలని పలువురు ఎమ్మెల్యేను కోరారు. అలాగే గతంలో కట్టుకున్న ఇళ్లకు బిల్లులు మంజూరు చేయించాలని, ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్‌తీగలు సరిచేయించాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. ఆయాశాఖల అధికారులను పిలిచి ప్రజల సమక్షంలోనే త్వరగా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని, కుంటిసాకులు చెప్పి తప్పించుకొని తిరిగే అధికారులను ఉపేక్షించేదిలేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంపీడీఓ శోభారాణి, సహకార సొసైటీ చైర్మన్ హరిసర్వోత్తమరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వేదావతి, ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, రవీంద్రనాయుడు, శేఖర్, పాపన్న, కొణిదేల సర్పంచ్ నవీన్, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవం



బుక్కాపురంలో ధ్వజ స్తంభానికి పూజలు చేస్తున్న పీఠాధిపతి సదానంద స్వామి, భక్తులు

మహానంది: బుక్కాపురం సమీపంలోని శ్రీ ఉమామహేశ్వర గురుపీఠం, శ్రీ శివ,పార్వతీ ఆలయం వద్ద బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. పీఠాధిపతి శ్రీ సదానంద స్వామి ఆధ్వర్యంలో అర్చకులు, పండితులు ఉదయం నుంచి గణపతిపూజ, జలాధివాసం, ధాన్యాధివాసం పూజల అనంతరం ధ్వజప్రతిష్ఠ, నవగ్రహాల మూర్తుల ప్రతిష్ఠ వైభవంగా చేపట్టారు. అలాగే గాజులపల్లె రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీ గంగా, గౌరీ సమేత మరకతలింగేశ్వర, నవగ్రహాల దేవాలయంలో ధ్వజ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఆలయ వ్యవస్థాపకులు కనమర్లపూడి మస్తాన్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.

దుండగులను కఠినంగా శిక్షించాలి

పగిడ్యాల: కర్నూలు నగరంలోని మాధవీనగర్‌లో రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కటౌట్‌ను కాల్చివేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం పడమర ప్రాతకోటలోని ఆయన ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ప్రజాభిమానాన్ని చూరగొన్న సిద్ధార్థరెడ్డి ఎదుగుదలను ఓర్వలేక ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలే నిప్పటించి అరాచకాలకు ఆజ్యం పోయాలని చూడడం పిరికిపంద చర్య అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దివాన్‌సాహెబ్, వైఎస్సార్‌సీపీ నాయకులు బీరవోలు వెంకటేశ్వర్లు, పుల్లారెడ్డి, రమణప్రసాద్, కురువ మల్లయ్య, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



దేవదాయశాఖ మంత్రి కొట్టుసత్యనారాయణకు ఆహ్వానపత్రికలను అందజేస్తున్న ఈఓ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో ఈ నెల 11 నుంచి 21వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టుసత్యనారాయణకు, దేవదాయ శాఖ కమిషనర్ డాక్టర్ ఎం హరిజవహర్‌లాల్‌లను ఆహ్వానించారు. బుధవారం దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రెడ్డివారిచక్రపాణిరెడ్డి, ఈఓ ఎస్‌లవన్న వారికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. దేవస్థాన ప్రధానార్చకులు వీరన్న స్వామి, మార్కండేయ శాస్త్రి, వేద పండితులు గంటి రాధాకృష్ణ వేదాశీర్వచనం చేసి స్వామివార్ల శేషవస్త్రాలను, లడ్డూప్రసాదాలను, జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

పాఠశాల ప్రహరీ క్లబ్‌లను ఏర్పాటు చేయాలి

పాములపాడు: పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేయాలని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రహరీ క్లబ్‌లో హెచ్‌ఎం, ఒక టీచర్, ఇద్దరు చొప్పున అమ్మయిలు, అబ్బాయిలతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వారానికి ఒక సారి వారు మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల పరిసరాల్లో వాటి విక్రయాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థుల ఎలాంటి సమస్యలున్న గోప్యంగా లెటర్ ద్వారా ఫిర్యాదుల పెట్టెలో వేసేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి హెచ్‌ఎం, మహిళా పోలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో దానిని తెరిచి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జెడ్పీహెచ్ స్కూల్స్ హెచ్‌ఎంలు కృష్ణమూర్తి, నాయక్, సుంకన్న, ప్రిన్సిపాల్ నాగరవీంద్ర పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో ..



రీజనల్ డైరెక్టర్‌ను సన్మానిస్తున ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి

మహానంది: స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రీజినల్ డైరెక్టర్ అండ్ జాయింట్ సెక్రటరీ ఐఏఎస్ డాక్టర్ నాగరాజా బుధవారం మహానంది వచ్చారు. మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో ఆలయ అధికారులు ప్రసాదాలు అందించి వేదాశీర్వానం చేయించారు.

రేపు సామాజిక తనిఖీ బహిరంగ సభ

జూపాడుబంగ్లా: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై ఈనెల 3న సామాజిక తనిఖీ బహిరంగ సభను జూపాడుబంగ్లా ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మంజులవాణి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2021 ఏప్రిల్ 01 నుంచి 2022 మార్చి 31 వరకు మండలం వ్యాప్తంగా రూ.7,66,08,315 నిధులు వెచ్చించి ఉపాధిహామీ పథకం, పంచాయతీరాజ్ శాఖల అధ్వర్యంలో పలురకాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులపై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఆడిట్‌లో వెల్లడైన విషయాలను ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, అధికారులకు బహిరంగంగా వెల్లడించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అందరూ పాల్గొని సోషల్ ఆడిట్‌లో వెల్లడించే విషయాలపై చర్చించవచ్చన్నారు.

4న బైకుల వేలం

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సరైన రికార్డులు లేని 25 బైకులను ఈనెల 4వ తేదీన వేలం వేస్తామని సీఐ కృష్ణయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాహనాల తనిఖీల్లో సరైన రికార్డులు లేకుండా పట్టుబడిన బైకులకు వేలం వేస్తామని, ఎవరైనా సరైన రికార్డులు కలిగి ఉంటే తమను సంప్రదించి రికార్డులు సమర్పించాలని కోరారు. రికార్డులు సమర్పించని వాహనాన్ని వేలంలో ఉంచుతామని స్పష్టం చేశారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి



బైర్లూటి వైద్య సిబ్బందితో నేషనల్ హెల్త్‌మిషన్ ప్రాంతీయ అధికారి అనురాధ

ఆత్మకూరు: గిరిజనులకు వైద్యాధికారులు అందుబాటులో ఉండి సకాలంలో వైద్యం అందించాలని నేషనల్ హెల్త్ మిషన్ ప్రాంతీయ అధికారి అనురాధ సూచించారు. మండలంలోని బైర్లూటి పీహెచ్‌సీని నేషనల్ హెల్త్ మిషన్ ప్రాంతీయ అధికారి అనురాధ బుధవారం తనిఖీ చేశారు. విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. గిరిజనులకు రక్తహీనత, పిల్లలకు, బాలికలకు, గర్భిణులకు సరైన సమయంలో చికిత్సలు అందించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టకాహారాన్ని పంపిణీ చేయాలన్నారు. సర్పంచ్ గురవమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి ప్రభావతమ్మ ,వైద్యాధికారులు గోపాల్, పవన్‌కుమార్, చంద్రశేఖర్, రేఖ, మోహన్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు



బండలాగుతున్న వృషభాలు



ఆలయ మైదానంలో తలబదుతున్న పొట్టేళ్లు

మిడుతూరు: రోళ్లపాడు అభయారణ్యంలో వెలసిన శ్రీ బరకసంజీవరాయ స్వామి ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన ఆరు పళ్ల విభాగం వృషభాల రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రథమ బహుమతి దాత కురువ మద్దిలేటి ప్రారంభించారు. పోటీల్లో మిడుతూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన బీరం బుల్స్ (రోళీ మెడమ్) వృషభాలు ప్రథమ స్థానంలో నిలిచి రూ. 40 వేలు దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా క్రాంతినగర్ ఆర్‌కే రెడ్డి బుల్స్ వంగూరు అనూషా రాణి గారి వృషభాలు, నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామానికి చెందిన బీరం బుల్స్ బీరం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డి వృషభాలు(కంబైన్డ్ జత) రెండో స్థానంలో నిలిచి రూ.30 వేలను అందుకున్నారు. తెలంగాణ నాగర్ కర్నూలుకు చెందిన లింగాల గ్రామానికి చెందిన ఎం రామచంద్రారెడ్డి ఎద్దులు, కర్నూలు జిల్లా కలుగొట్లకు చెందిన బజారు, దొర్నిపాడుకు చెందిన మనోహర్ యాదవ్ (కంబైన్డ్ జత) మూడు, నాల్గవ సమానంగా నిలిచి రూ. 30 వేలు, వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన భావన వృషభాలు ఐదవ స్థానంలో నిలిచి రూ. 6 వేలు, పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన పల్లవి ఎద్దు ఆరో స్థానంలో నిలిచి రూ. 5 వేలు నగదును అందుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పేరెడ్డి మురళీమోహన్‌రెడ్డి, సభ్యులు రూరల్ సీఐ సుధాకర్ రెడ్డిని దుశ్శాలువాలతో సన్మానించారు. గ్రామ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామిరెడ్డి, మాజీ సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూకేటగిరీ విజేత పెద్దకొట్టాల

మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి న్యూ కేటగిరీ విభాగం బండలాగుడు పోటీలలో పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి వృషభాలు 6581 అడుగులు లాగి ప్రథమస్థానంలో నిలిచి రూ. 50వేలు గెలుచుకున్నాయి. విజేతలైన వృషభాల యజమానులకు బుధవారం బహుమతులను అందజేశారు. నంద్యాల జిల్లా డోన్ తాలూకా గొర్లగుట్ట గ్రామానికి చెందిన బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ఎంజీవీఆర్ బుల్స్, చిన్న నెలటూరుకు చెందిన గాజుల కుమార స్వామి(కంబైన్డ్ జత) వృషభాలు రెండో స్థానంలో నిలిచి రూ.40వేలు, ప్రకాశం జిల్లా దర్శికి చెందిన గానుపెంట రాజశేఖరరెడ్డి ఎద్దులు, నంద్యాల జిల్లా వనికందిన్నె గ్రామానికి చెందిన తలారి పెద్ద శరభయ్య వృషభాలు మూడు, నాలుగు స్థానాల్లో సమానంగా నిలిచి రూ.50 వేలను రూ. 25 వేల చొప్పున, ప్రకాశం జిల్లా బురుజుపల్లి గ్రామానికి చెందిన ఎర్రమల సోహిత్‌రెడ్డి వృషభాలు ఐదో స్థానంలో నిలిచి రూ.10 వేలు, నంద్యాల జిల్లా జిల్లెల్ల గ్రామానికి చెందిన నాగిరెడ్డి ఎద్దు ఆరో స్థానంలో నిలిచి రూ. 5 వేలు నగదును అందుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పొట్టేళ్ల పోటీల విజేత గుడిపాడు

బుధవారం నిర్వహించిన జిల్లాస్థాయి పొట్టేళ్ల పోటీలను ఎస్ఐ మారుతిశంకర్ ప్రారంభించారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో మిడుతూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన గుడిపాడు అంజి పొట్టేలు ప్రథమ స్థానంలో నిలిచి రూ. 15వేలు, నంద్యాల రమేష్ పొట్టేలు రెండో స్థానంలో నిలిచి రూ. 10 వేలు, మిడుతూరు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన బయాస్ పొట్టేలు మూడో స్థానంలో నిలిచి రూ.6 వేలు, గడివేముల మండలం కొర్రపోలూరు వెంకటేష్ పొట్టేలు నాల్గవ స్థానంలో నిలిచి రూ.3 వేలు నగుదును అందుకున్నాయి.

కనుల పండువగా గ్రామోత్సవం



బొల్లవరంలో స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

మహానంది: బొల్లవరం గ్రామంలో కొలువైన శ్రీ చంద్రమౌళీశ్వర, రాజరాజేశ్వరీ స్వామివార్ల కల్యాణోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు ఓరుగంటి రాజా రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు నిర్వహించారు. రాత్రి స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం కనుల పండువగా సాగింది.

ఘనంగా భీష్మ ఏకాదశి పూజలు

బండిఆత్మకూరు: కాకనూరు గ్రామంలో బుధవారం భీష్మ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి ఆశ్రమ నిర్వాహకులు శివయోగేంద్ర సరస్వతి అధ్వర్యంలో భీష్ముని గొప్పదనాన్ని వివరించారు. భిష్ముడు అంపశయపై వివరించిన సందేశాలను భక్తులకు వివరించారు.